క్లుప్తంగా

గణేష్ కాలనీలో వాక్ విత్ కేవీఆర్



చింతలపూడిలో మార్నింగ్ వాక్‌లో ప్రజలతో మాట్లాడుతున్న కంభం విజయరాజు

చింతలపూడి: చింతలపూడి వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థి కంభం విజయరాజు చింతలపూడిలో మార్నింగ్ వాక్ చేస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వాక్ విత్ కేవీఆర్ అంటూ శనివారం ఉదయం గణేష్ కాలనీలో ప్రజలను నేరుగా కలుసుకున్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన పథకాలను, పాలనలో తీసుకొచ్చిన సంస్కరణలను వివరించి ప్రజల మద్దతు కోరారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అభివృద్ధి, సంక్షేమ ప్రభుత్వానికి అండగా నిలవారలని అభ్యర్థించారు.

నేత్రపర్వంగా సువర్చలా హనుమద్ కల్యాణం



మద్ది క్షేత్రంలో సువర్చలా హనుమద్ కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

జంగారెడ్డిగూడెం రూరల్: మండలంలోని గురవాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయస్వామి క్షేత్రంలో సువర్చలా హనుమద్ కల్యాణం నిర్వహించారు. ఆలయ అర్చకులు, వేద పండితులు కల్యాణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు స్వామి వారి కల్యాణాన్ని వీక్షించారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి ఆకుల కొండలరావు, ఆలయ పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ, కురగంటి రంగారావు పాల్గొన్నారు.

అంతిమ విజయం పేదలదే కావాలి

- రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత
- విస్తృతంగా ఎన్నికల ప్రచారం
- అభివృద్ధిని చూసి ఓటు వేయాలి : తెల్లం రాజ్యలక్ష్మి



బుట్టాయగూడెం వారాంతపు సంతలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి

ద్వారకాతిరుమల: ప్రస్తుత ఎన్నికలు పేదలు, పెత్తందారులకు మధ్య జరుగుతున్న యుద్ధమని, ఈ పోరులో అంతిమ విజయం పేదలదే కావాలని రాష్ట్ర హోం మంత్రి, గోపాలపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తానేటి వనిత అన్నారు. మండలంలోని సత్తెన్నగూడెం, రాళ్లకుంట, కొమ్మర, కోడిగూడెం, సాయన్నపాలెం, మద్దులగూడెం, సీహెచ్ పోతేపల్లి గ్రామాల్లో శనివారం ఆమె ఎన్నికల ప్రచార ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని ప్రజలు మంత్రి వనితకు ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా వనిత మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 120 కోట్ల జనాభా సంక్షేమానికి బీజేపీ రూ.10 లక్షల కోట్లు ఖర్చు చేస్తామని చెబుతుంటే, కేవలం 5 కోట్ల జనాభా ఉన్న మన రాష్ట్ర ప్రజల సంక్షేమానికి రూ.6 లక్షల కోట్లు వెచ్చిస్తానని చంద్రబాబు హామీ ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందన్నారు. దీన్ని బట్టి చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టో మోసపూరితంగా ఉందని స్పష్టమవుతోందన్నారు. జగనన్న మాట ఇస్తే.. తప్పరని, మళ్లీ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నను సీఎం చేసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తులపై ఓటేసి గోపాలపురం ఎమ్మెల్యేగా తనను, రాజమండ్రి ఎంపీగా గూడూరి శ్రీనివాస్‌ను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరారు. కోడిగూడెంలో నిర్వహించిన ప్రచారంలో రాజ్యసభ సభ్యుడు గొల్ల బాబూరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ చెలికాని రాజబాబు, జెడ్పీటీసీ చిగురుపల్లి శామ్యూల్, పార్టీ మండల కన్వీనర్ ప్రతాపనేని వాసు, చెలికాని బుల్లియ్య, పోల్కంపల్లి అనీల్ బాబు, చెలికాని సంజయ్‌బాబు, దాకారపు బంగారమ్మ, పల్లపాటి ధర్మారావు, మానుకొండ సుబ్బారావు, గుర్రాల లక్ష్మణ్, తాండ్ర సురేష్, ఆచంట బన్ను, బొండాడ వెంకన్నబాబు, పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్, మానుకొండ మణి, మానుకొండ కన్నయ్య, మానుకొండ ప్రసాద్, చెలికాని ప్రవీణ్, యాచమనేని నాగేశ్వరరావు, మండల జేసీఎస్ కన్వీనర్ భోగరాజు సాయికృష్ణ, ఘంటా శ్రీను, మల్లెపూడి నాగమణి, షేక్ భాషా, డీజే, దాకారపు అగ్గియ్య తదితరులున్నారు.

నవరత్నాలతో పేదల జీవితాల్లో వెలుగు

ఎమ్మెల్యే తెల్లం బాలరాజు, అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి

బుట్టాయగూడెం: నవరత్న పథకాల అమలుతో పేదల జీవితాల్లో వెలుగులు నింపిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అందరూ అండగా నిలవాలని, వైఎస్సార్‌సీపీని గెలిపించాలని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు, పార్టీ అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి అన్నారు. బుట్టాయగూడెం సచివాలయ పరిధిలోని గ్రామాల్లో శనివారం వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్యాన్ గుర్తుకు ఓటు వెయ్యాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా అభ్యర్థి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ పోలవరం నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే తెల్లం బాలరాజు ఎనలేని కృషి చేశారని అన్నారు. అభివృద్ధిని చూసి ఓటు వెయ్యాలని అన్నారు. మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయితేనే పథకాలు కొనసాగుతాయని పేదలందరికీ మేలు జరుగుతుందని చెప్పారు. బుట్టాయగూడెంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు ఉత్సాహంగా ప్రచారంలో పాల్గొన్నారు. పార్టీ సీనియర్ నాయకులు అల్లూరి రత్నాజీరావు, ఆరేటి సత్యనారాయణ, సయ్యద్ బాజీ, కరాటం కృష్ణస్వరూప్, జెడ్పీటీసీ మొడియం రామతులసి, వైస్ ఎంపీపీలు కుక్కల వరలక్ష్మి, గగ్గులోతు మోహన్‌రావు, సర్పంచ్ తెల్లం వెంకాయమ్మ, ఎంపీటీసీ తెల్లం రమణ, మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలవరంలో ప్రచారం

పోలవరం రూరల్: పోలవరం మండలంలోని ప్రతి గ్రామంలో వైఎస్సార్‌సీపీ ప్రచారం చేస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. పోలవరం గ్రామంలో సర్పంచ్ పాడుం పుష్ప, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బుగ్గా మురళీకృష్ణ, స్థానిక నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ప్రచారం చేపట్టారు.

గ్రామాల్లో ఊపందుకున్న ప్రచారం

కొయ్యలగూడెం: వైఎస్సార్‌సీపీ ప్రచార కార్యక్రమానికి శ్రేణులు నిరంతరం శ్రమిస్తూ పార్టీ పట్ల తమ నిబద్ధతను చాటుతున్నారు. శనివారం బోడిగుడెం పంచాయతీ పరిధిలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ప్రచార నిర్వహించారు. ఎంపీ అభ్యర్థిగా కారుమూరు సునీల్, ఎమ్మెల్యే అభ్యర్థిగా తెల్లం రాజ్యలక్ష్మికి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో విజయం చేకూర్చాలని ప్రచారం సాగిస్తున్నారు.



ద్వారకాతిరుమల: సత్తెన్నగూడెంలో రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత ప్రచారంలో పార్టీ శ్రేణుల కోలాహలం



పోలవరంలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



కొయ్యలగూడెం: బోడిగూడెంలో ప్రచార నిర్వహిస్తున్న పార్టీ శ్రేణులు

పోలింగ్ స్టేషన్ల పరిశీలన



పట్టిసీమలో పోలింగ్‌స్టేషన్‌ను పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల పరిశీలకులు

పోలవరం రూరల్: పోలవరం మండలం పట్టిసీమలోని 271, 272 పోలింగ్ స్టేషన్లను జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎస్‌ఏ రామన్, జిల్లా పోలీసు పరిశీలకులు టి. శ్రీధర్ అధికారులతో కలిసి శనివారం పరిశీలించారు. ప్రజలు ఓటుహక్కును వినియోగించుకునేందుకు వీలుగా ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పోలింగ్ స్టేషన్‌లో విద్యుత్, టాయిలెట్, ఇంటర్నెట్ వంటి కనీస సౌకర్యాలను వారు పరిశీలించారు. ఓటరు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా భద్రతా ఏర్పాట్లకు చర్యలు తీసుకోవాలని వారు అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూమ్ పరిశీలన



కేఆర్‌పురం ఐటీడీఏలో ఎన్నికల ఏర్పాట్లపై చర్చిస్తున్న ఆర్వో సూర్యతేజ, పరిశీలకులు

బుట్టాయగూడెం: సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో భాగంగా శనివారం కేఆర్‌పురంలో పోలవరం నియోజకవర్గానికి సంబంధించి ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌ను సాధారణ ఎన్నికల పరిశీలకులు ఎస్‌ఏ రామన్, జిల్లా ఎన్నికల పోలీస్ పరిశీలకులు టి. శ్రీధర్ కలిసి పరిశీలించారు. పోలవరం రిటర్నింగ్ అధికారి ఎం. సూర్యతేజ, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.పోలవరం నియోజకవర్గంలో శనివారం 1,195 మంది పోస్టల్ బ్యాలెట్‌ను, 90 మంది హోమ్ ఓటింగ్‌ను వినియోగించుకున్నారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి సూర్యతేజ తెలిపారు.

పారిజాత గిరికి పోటెత్తిన భక్తులు

జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెం గోకుల తిరుమల పారిజాతగిరి వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామి వారిని విశేషంగా అలంకరించి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారని ఈవో మానికల రాంబాబు తెలిపారు.

మాట తప్పని నాయకుడు సీఎం జగన్

- ఎంపీ కోటగిరి శ్రీధర్ బాబు
- కామవరపుకోటలో కంభం విజయరాజుతో కలిసి ప్రచారం



కామవరపుకోట: కంభం విజయరాజుతో కలిసి ప్రచారంలో పాల్గొన్న ఎంపీ కోటగిరి శ్రీధర్ బాబు

కామవరపుకోట: మాట తప్పని, మడమ తిప్పని నాయకుడు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అని ఎంపీ కోటగిరి శ్రీధర్ బాబు అన్నారు. మండలంలో అంకాలంపాడు పంచాయతీ జలపవారిగూడెం, పాతూరు, కామవరపుకోట, రామన్నపాలెం, ఈస్ట్ యడవల్లిలో ఎన్నికల ప్రచారంలో భాగంగా చింతలపూడి ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజుతో కలిసి ఎంపీ శ్రీధర్ ప్రచారం నిర్వహించారు. పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని బైక్ ర్యాలీ నిర్వహించారు. జంగారెడ్డిగూడెం మద్ది ఆంజనేయ స్వామి దేవస్థానం చైర్మన్ కేసరి సరిత రెడ్డి ఆధ్వర్యంలో జలపవారిగూడెం గ్రామస్తులు తీన్మార్ డబ్బులతో హుషారుగా డాన్సు చేస్తూ ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ కోటగిరి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ అన్ని వర్గాలకు సంక్షేమాన్ని అందించే ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిని మరలా సీఎం చేయాలని, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజును, ఎంపీ అభ్యర్థి కారుమూరు సునీల్ కుమార్‌ను గెలిపించాలని ఆయన కోరారు. కన్వీనర్లు మిడత రమేష్‌బాబు, నానాది సాగర్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోరుముచ్చు గోపాల్ యాదవ్, జెడ్పీటీసీ కడిమి రమేష్, చింతలపూడి ఏఎంసీ మాజీ చైర్మన్ మేడవరపు అశోక్ శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ సాయినా కనకరాజు, మేడూరి రంగబాబు, కేసరి శ్రీహరి రెడ్డి, కేసరి నితిన్ రెడ్డి, కర్రిపోతు అనూష, చొక్కా స్వర్ణ, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ప్రగడవరంలో వైఎస్సార్‌సీపీ ప్రచారం


చింతలపూడి: ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ యాదవ్, అసెంబ్లీ అభ్యర్థి కంభం విజయరాజును గెలిపించాలని కోరుతూ వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్ జ్ఞానారెడ్డి శనివారం ప్రగడవరం,పొణుకుమాడులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సొసైటీ అధ్యక్షుడు అలవాల బాబు, పార్టీ నాయకులు గోలి రామకృష్ణారెడ్డి, చండీప్రియ, పి వినోద్‌రెడ్డి, అజయ్‌రెడ్డి, సూర్యం, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లక్కవరంలో ఎన్నికల ప్రచారం

జంగారెడ్డిగూడెం రూరల్: మండలంలోని లక్కవరంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజల వద్దకు వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సర్పంచ్ గెల్లా వెంకట రమణ, ఎంపీపీ కొదమ జ్యోతి, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, ఎంపీటీసీ దల్లి మోహన్‌రెడ్డి, రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ జ్యోతిక రెడ్డి, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నిమ్మ గురునాధరెడ్డి, సొసైటీ చైర్మన్ దల్లి నాగేశ్వరరావు, నాయకులు చిట్టిబొమ్మ శివరామకృష్ణ, మల్లెల్లి సూర్యనారాయణ పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెంలో విస్తృత ప్రచారం

జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి శనివారం విస్తృత ప్రచారం చేశారు. జంగారెడ్డిగూడెం 26వ వార్డుల్లో పట్టణ అధ్యక్షుడు చిటికెల అచ్యుతరామయ్య ఆధ్వర్యంలో గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని, చింతలపూడి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజు, ఏలూరు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైస్ చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు, జెడ్పీటీసీ, ఏలూరు జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు పోల్నాటి బాబ్జి, మండవల్లి విజయసారధి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీవీఆర్ చౌదరి, జిల్లా కార్యదర్శి ముప్పిడి శ్రీనివాస్, మేడవరపు విద్యాసాగర్, ఏలూరు జిల్లా మహిళా అధ్యక్షురాలు వందనపు సాయిబాల పద్మ, బత్తిన చిన్న, కౌన్సిలర్‌లు దొంతు మాధవ్, ఎల్.వెంకటేశ్వరరావు, ఉగ్గం దుర్గాప్రసాద్, నేకూరికిషోర్, సంకు సురేష్, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ అక్బర్, ఏలూరు జిల్లా జేసీఎస్ కన్వీనర్ చింత అనిల్‌కుమార్‌గౌడ్, జిల్లా వైసీపీ కార్యవర్గ సభ్యులు గెద్దాడ శ్రీను, నాయకులు మీడియా కో–ఆర్డినేటర్ చిప్పాడ వెంకన్న, గూడపాటి రాధాకృష్ణ, బూత్ కన్వీనర్ కె.ప్రకాష్, భావన రుషి, మహ్మద్ హాఫీజ్, కాసర శేషారెడ్డి, షేక్ అమీర్, తల్లాడ శ్రీను, తాడేపల్లి ఉమాదేవి రామారావు, వీరవల్లి సోమేశ్వరరావు, పంది రాజా, పెసరగంటి త్రిమూర్తులు, తల్లాడ సంజయ్, చిట్లూరి సర్వేశ్వరరావు, మాచవరపు నాగేంద్ర, మల్లవరపు నాగపాసు, చలపతి నాగు, కళ్యాణ్ వర్మ పాల్గొన్నారు.



కామవరపుకోట: జలపవారిగూడెంలో హుషారుగా నృత్యం చేస్తున్న వైఎస్సార్ సీపీ మహిళా కార్యకర్తలు



చింతలపూడి: ప్రగడవరంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



జంగారెడ్డిగూడెం: ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

సీఎం జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం



మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యుడు, గొల్లా బాబూరావు, చిత్రంలో ఎంపీ కోటగిరి శ్రీధర్, ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజు

కామవరపుకోట: రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డితోనే సాధ్యమని రాజ్యసభ సభ్యుడు గొల్లా బాబూరావు అన్నారు. శనివారం మండలంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మిడత రమేష్ బాబు నివాస గృహంలో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజును, ఏలూరు నియోజవర్గ ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్‌ను గెలిపించేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. ఎంపీ కోటగిరి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజు, రాష్ట్ర కార్యదర్శి గోరుముచ్చు గోపాల్ యాదవ్, నాయకులు చింతలపూడి ఏఎంసీ మాజీ చైర్మన్ మేడవరపు అశోక్ శ్రీనివాస్, జెడ్పీటీసీ కడిమి రమేష్, కేసరి నితీష్ రెడ్డి, మండల కన్వీనర్ మిడతా రమేష్ బాబు, టౌన్ కన్వీనర్ నానాది సాగర్, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

చెక్ పోస్టుల తనిఖీ

చింతలపూడి: మండలంలోని అల్లిపల్లి, లింగగూడెం ఎన్నికల చెక్ పోస్టులను ఎన్నికల వ్యయ పరిశీలకుడు టి జోర్డన్ భూటియా శనివారం పరిశీలించారు. లింగగూడెంలోని ఎన్నికలకు సంబంధించిన చెక్ పోస్టులను, రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న దృష్ట్యా చెక్‌పోస్ట్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఏలూరు పార్లమెంట్ సహాయ వ్యయ పరిశీలకులు పీఎస్ వీఎస్ శివనాగరాజు తదితరులు ఉన్నారు.

ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ

కుక్కునూరు: మండలంలో అన్ని పంచాయతీల పరిధిలో ఎన్నికల ప్రచారం విస్తృతంగా సాగింది. శనివారం కుక్కునూరు మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా వైఎస్సార్‌సీపీ నాయకులు ఉపాధి కూలీలను ఓట్లు అభ్యర్థించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కుచ్చర్లపాటి నరసింహారాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాదిరాజు వెంకన్న బాబు ఆధ్వర్యంలో ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. మల్లెల చంటి నాయుడు, చిన్న నరసింహారాజు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోండి

చింతలపూడి: ప్రలోభాలకు లొంగకుండా పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలని నియోజకవర్గ ఎన్నికల ఆర్వో కె.అద్దయ్య సూచించారు. స్థానిక జెడ్పీ గరల్స్ హైస్కూల్లో శనివారం ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులకు, సహాయ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సక్రమంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని కోరారు. ఎన్నికల సందర్భంగా వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. శిక్షణ అనంతరం 2,079 పోస్టల్ బ్యాలెట్లకు 1,002 మంది పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్నట్లు తెలిపారు.మొత్తం 48.19 శాతం పోలైనట్లు చెప్పారు.

ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ

జంగారెడ్డిగూడెం: మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఆర్టీసీ డిపో మేనేజర్ గంగాధరరావు ప్రారంభించారు. మానవత సభ్యులను డీఎం అభినందించారు. మానవత మండల కార్యదర్శి గద్దే సత్యనారాయణ మాట్లాడుతూ ఎల్‌ఐసీ కృష్ణమూర్తి తన మాతృమూర్తి జ్ఞాపకార్థం అందించిన ఆర్థిక సహకారంతో మజ్జిగ పంపిణీ చేసినట్టు చెప్పారు. కార్యక్రమంలో ట్రెజరర్ ఇమ్మంది మాధవరావు, కార్యవర్గ సభ్యులు ఎల్.రఘురాం, ఖండవల్లి ఆశీర్వాదం, మండల చైర్మన్ ఆకుల ధర్మరాజు, ఎల్ఐసి కృష్ణమూర్తి, ఎలికే తాతారావు, ఎస్.చక్రధర్‌రావు, మానవతా జిల్లా కన్వీనర్ త్రిపుర సుందరి, కర్పూరం వెంకన్నబాబు, మ్యాక్స్ సొసైటీ లిమిటెడ్ బ్యాంక్ మేనేజర్ సింగలూరి పార్థసారథి పాల్గొన్నారు.

బైక్‌పై నుంచి జారిపడి మహిళకు తీవ్ర గాయాలు

ద్వారకాతిరుమల: శ్రీవారి క్షేత్రంలోని శివాలయానికి వెళ్లే ఘాట్ రోడ్డులో బైక్‌పై నుంచి జారిపడి శనివారం ఒక భక్తురాలు తీవ్ర గాయాల పాలైంది. స్థానికుల కథనం ప్రకారం. తాడేపల్లిగూడెంకు చెందిన భక్తుడు తన భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి బైక్‌పై క్షేత్రానికి విచ్చేశాడు. స్వామివారి దర్శనానంతరం స్వగ్రామానికి శివాలయం ఘాట్ రోడ్డు మీదుగా పయనమయ్యారు. టోల్‌గేటు దాటి కొండ కిందకు వెళ్లే క్రమంలో ఒక్కసారిగా బైక్ స్పీడ్ బ్రేకర్ ఎక్కడంతో, వెనుక కూర్చున్న మహిళ ఒక్కసారిగా జారి కింద పడింది. దాంతో తీవ్రగాయాలపాలైన ఆమెను శ్రీవారి ఆలయ డీఈ టి.సూర్యనారాయణ దేవస్థానం అంబులెన్స్‌లో స్థానిక పీహెచ్‌సీకి తరలించి, చికిత్సనందించారు. అనంతరం అదే అంబులెన్స్‌లో తాడేపల్లిగూడెంలోని స్వగృహానికి ఆమెను తరలించారు.